ప్రజాశక్తి

బుధవారం 17 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఉపాధిపై ఎండల ప్రభావం

- రోజు 52 వేల మంది కూలీలు
- దినసరి కూలీ రూ.300
- టెంట్లు, మజ్జి లేవు...

జిల్లా వ్యాపితంగా ఉపాధి పనులు ప్రారంభమయ్యాయి. తీవ్రమైన ఎండలు ఎన్నికల కారణంగా కూలీలు తగ్గుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సదుపాయాలు కల్పించడంలో అక్కడక్కడ నిర్లక్ష్యం కనిపిస్తోంది.ఎండల కారణంగా ప్రతి రోజూ ఉదయం 6నుంచి 11 గంటల వరకు పనులు నిర్వహిస్తున్నారు. ఆ అవకాశం ఉంటే సాయంత్రం కూలి పనులు చేస్తున్నారు. అనేక చోట్ల టెంట్లు కనిపించడంలేదు. మజ్జిగ, మంచినీరు, ఆరోగ్య కిట్లు లేవు.రోజు కూలి రూ.300 చెల్లిస్తున్నారు. ఎండల తీవ్రతను బట్టి కూలీలకు సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వం పేదలకు వంద రోజుల కూలి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఉపాధిహామీ పనులు కొన్ని చోట్ల బాగా జరుగుతుండగా కొన్నిచోట్ల నిర్లక్ష్యం కనిపిస్తుంది. జిల్లా వ్యాపితంగా 37మండలాల్లో 3.30లక్షల జాబ్ కార్డులున్నాయి. 5.46లక్షల మంది కూలీలు ఉండగా ఇందులో 4లక్షల 8వేలమంది మాత్రమే పనులకు వస్తున్నారు. జాబ్ కార్డుల్లో 2లక్షల 60వేల కార్డులు మాత్రమే యాక్టివ్‌గా ఉంటున్నాయి. ఎండల తీవ్రతను బట్టి ప్రభుత్వం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 11గంటల వరకు పనులు కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన ప్రభుత్వ పనులు సాగునీరు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపాధి కూలీలను ఉపయోగిస్తున్నారు. జిల్లా వ్యాపితంగా 718 గ్రామ పంచాయతీల్లో పనులు జరుగుతున్నాయి. ప్రధానంగా మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు, తదితర ప్రాంతాల్లో కూలీలు ఉపాధి పనులపై ఆధారపడుతున్నారు. గతేడాది రోజు కూలీ రూ.272లు ఉండగా ప్రస్తుతం రూ.300లకు పెంచారు. ఉదయం 9గంటలకు భానుడు భగ భగమంటున్నారు. 11గంటల సమయానికి ఎండలు తీవ్రంగా ఉంటున్నాయి.పనిచేసే చోట కూలీల కోసం షామినాలు, టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. కొన్నిచోట్ల మాత్రమే అమలవుతున్నాయి. ఇలాంటి సౌకర్యాలు లేని చోట్ల చెట్ల కింద తలదాచుకుంటున్నారు. వడదెబ్బ లాంటివి తగల కుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీరు ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రాథమిక చికిత్స కోసం ఆరోగ్య కిట్స్ ఉండాలి. కొన్ని చోట్ల మాత్రమే ఈ సదుపాయాలు కల్పిస్తున్నారు. గతంలో అధికారులు మజ్జిగ వంటివి ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం మజ్జిగ ఇవ్వాలనే ఆదేశాలు తమకు

▶ 2లో

నెత్తురోడిన జాతీయ రహదారి

-ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

-ఒకే కుటుంబంలో ఐదుగురు దుర్మరణం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం, మంగమూరు రోడ్డు జాతీయ రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.కావలి వైపు ఆగి ఉన్న లారీని కారు అతివేగంతో ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పోలీసుల సమాచారం మేరకు.. మతులు జలదంకి మండలం, చామదల గ్రామం ఎస్సి కాలనీకి చెందిన ఒకే కుటుంబ సభ్యులు గంట రమణమ్మ, దావులూరి శ్రీనివాసులు, దావు 0లూరి వరలక్ష్మి, గంటా నీలిమ, గంట నందూ రులుగా గుర్తిం చారు. వీరు హైదరా బాదులో వలస కూలీలుగా వెళ్లి శ్రీరామ నవమి పండుగ సంద ర్భంగా చామదలకు వచ్చారు. పండుగ సామగ్రి కొనేందుకు చామదల నుంచి బ్రాహ్మణ కాక మీదుగా కావలికి వెళ్లాల్సి ఉంది. అటు వైపు రోడ్డు సరిగ్గా లేకపోవడంతో బోగోలు నుంచి కావలికి వెళ్తున్నారు. ముంగమూరు రోడ్డు వద్ద ఆగి ఉన్న లారీని కారు అతివేగంగా వెనుక భాగం ఢీకొంది. దీంతో కారు ముందు భాగం లారీ వెనక భాగంలో ఇరు క్కు పో యింది. కా రులో ప్రయాణిస్తున్న ఐదు గురి తలలకు బలమైన గాయాలు కావడంతో వారు అక్కడికక్కడే దుర్మ రణం చెందారు. సం ఘటన స్థలానికి కావలి డిఎస్‌పి వెంకట రమణ, రూరల్ సిఐ నాగ భూషణం, శ్రీని వాసులు చేరుకొని మృత దేహాలను పరి శీలిం చారు. అనం తరం పోసు ్టమార్టం నిర్వహిం చేందుకు కావలి ప్రభు త్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను తీస్తున్న దృశ్యం

సుపరిపాలన అందిస్తాం..

▶ 7లో

ఇండియా ఫోరమ్‌తోనే దేశాభివృద్ధి

నామినేషన్ల స్వీకరణ ట్రయల్‌రన్ ▶ 2లో

గడప గడపకు వైసిపి ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా సతీమణి లక్ష్మి

ప్రజాశక్తి -ఉలవపాడు : కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్ సతీమణి బుర్రా లక్ష్మి మంగళవారం ఇంటింట ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఉలవ పాడు పంచాయతి పరిధిలోని హై స్కూల్ సంఘం, రీజరు కాలనీ ,కొత్తూరు, సొసైటీ బజారు ,కష్ణుడు గుడి సెంటర్ ఏరియాలో గడపగడపకూ ప్రచారం చేశారు. వైసిపి కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, పార్లమెంట్ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయ సాయిరెడ్డిని గెలిపిం చాలని కోరారు. ఉలవపాడు ఎంపీపీ వాయల మస్తానమ్మ, జెడ్పిటిసి చేవూరి అరుణ, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, వైసిపి మం డల అధ్య క్షులు పోతు రాజు, వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజల్ ఉన్నారు.

పెద్దపవనిలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం : టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మండలంలోని పెద్దపవనిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఆయనకు టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పెద్దపవని బస్టాండ్ సెంటర్లో ఆయన మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. ఎన్నికల్లో తనను, ఎంఎల్ఏగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపిగా గెలిపిం చాలని కోరారు. గ్రామ టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య మాజీ సర్పంచ్ నాయబ్ టిడిపి నేతలు డాక్టర్ గనిపనేని నరసిం హారావు, ఎస్‌డి నాయబ్ రసూల్ ఉన్నారు.

ఇంటూరికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

నిబంధనలు పాటించని

కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు

వేసవి సెలవులో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ అందుకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యాశాఖాధి కారులను కోరారు. ఈ మేరకు సోమవారం విద్యాశాఖ కార్యాలయ ఎఒ గోపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి.నరేంద్ర మాట్లాడుతూ మార్చి నెల 20వ తేదీ నాటికి ఇంటర్ బోర్డ్ పరీక్షలు ముగియడంతో ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిందన్నారు. ఇంటర్ బోర్డు అధికారులు మార్చి 28 నుంచి అధికారికంగా సెలవులు ప్రకటిం చారన్నారు. జిల్లాలోని ప్రయివేటు కార్పొరేట్ కళాశాల యాజ మాన్యాలైన నారాయణ, చైతన్య వంటి ప్రయివేటు కళాశాలలు నిబంధనలు ఉల్లంఘించి ఇష్టానుసారంగా కళాశాలలో తరగతులు నిర్వహిస్తు న్నాయన్నారు. ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న కళాశాలపై కూడా చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ నిబంధన ఉల్లంఘించి తరగతులు నిర్వహిస్తున్న కళాశాలపై చర్యలు చేపట్టి వాటి గుర్తింపులనురద్దు చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డి.చరణ్, విష్ణు ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజలపక్షాన నిలిచే 'సిపిఎం'ను ఆదరించండి

నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక వర్గాల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు, ఉద్యమాలు చేసి హక్కులను కాపాడుతున్న సిపిఎంను ఈ ఎన్నికల్లో ఆదరిం చాలని ఇండియా ఫోరమ్ నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్ , సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి ఓటర్లకు పిలుపు నిచ్చారు. మంగళ వారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆయన 11వ డివిజన్ పరిధి లోని ఎన్‌టి ఆర్ నగర్ ప్రాంతంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా బిట్-1, రింగ్ రోడ్డు సెంటర్, మసీదు సమీపంలోని పల్లిపాళెం తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మూలం రమేష్ మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాం తంలో సుమారుగా 30 ఏళ్ల నుంచి నుంచి నిరుపేదలు నివాసాలు ఏర్పరుచుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. సిపిఎం చేసిన ఎన్నో పోరాటాల ఫలితంగా కొంత మందికి పట్టాలు ప్రభుత్వం పంపిణీ చేయగా మరి కొంత మందికి ఇంకా పట్టాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. పట్టాలు పంపిణీ చేసినప్పటికీ ఆ స్థలాలకు రిజిస్ట్రేషన్లు జరగడం లేదన్నారు. ఈ ప్రాంతంలో డ్రెయినేజీ అవుట్ లెట్ల నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్గంధభరితమైన వాసనలు వెదజల్లుతు, దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారిపోతున్నా యన్నారు. డి రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిమిత స్థానాలకు సిపిఎం పోటీ చేస్తున్నప్పటికీ , ప్రజల హక్కుల సాధన కోసం నికరంగా పోరాటం చేస్తున్నది సిపిఎం మాత్రమేనని రమాదేవి తెలిపారు. శ్రామిక మహిళా సంఘం నాయకురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కా రానికి ఉద్యమాలు, పోరాటాలు చేసేది

▶ 2లో

ప్రచారంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి . రమాదేవి

ఉపాధిపై ఎండల ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)

లేవంటూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. కొన్ని చోట్ల ఇంటి వద్ద తెచ్చుకున్న నీళ్ల బాటిళ్లతోనే కూలీలు సర్దుకుంటున్నారు. వారం వారం పేమెంట్స్ అందించాల్సి ఉంది. జిల్లా వ్యాపితంగా ఉన్న పెండింగ్ కూలీలను చెల్లించామని డ్వామా అధికారులు తెలిపారు. జిల్లా వ్యాపితంగా ఎన్నికలు ఊపందుకోవడంతో కొందరు కూలీలు ప్రచారంలో నిమగ్నమవుతున్నారు. ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్య తగ్గుతుంది. ప్రతేడాది ఉపాధి పనుల కోసం భారీగా వచ్చే కూలీలు ప్రస్తుతం ఎండలు, ఎన్నికల కారణంగా తగ్గినట్లు కనిపిస్తున్నాయి. ఉపాధి పనులు చేసుకుంటున్న కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సి ఉంది.

ఆఫీసు చుట్టూ తిరుగుతున్నాం..

చల్లగాలి వెంకటమోహన్, వరికుంటపాడు గ్రామం

మా ఇంట్లో ముగ్గురికి ఉపాధి కూలీలుగా అర్హత ఉంది. జాబ్ కార్డు కావాలని మూడు నెలలుగా ఉపాధి ఆఫీసు చుట్టూ తిరుగుతున్నాం. కార్డు ఇవ్వకుండా ఏదేదో కారణాలు చెబుతున్నారు. పని కల్పించాలని ప్రాథేయ పడుతున్నా అధికారులు స్పందించడంలేదు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని మా కుటుంబానికి జాబ్ కార్డు ఇప్పించాలి.

టెంట్లు, నీళ్లు లేవు..

సి.సుబ్బారాయుడు, కొత్తపల్లి గ్రామం

ఉపాధి పనులకు వెళుతున్నాం. ఎండలు ఎక్కువగా ఉన్నప్పటికీ కుటుంబ పోషణ కోసం పనులకు పోవాల్సి వస్తుంది. ఎండలు తీవ్రంగా ఉన్నాయి. ఆ ప్రాంతంలో షామి నాలు, టెంట్లు వేయలేదు. మంచి నీరు లేవు. మజ్జిగ సంగతి సరే సరి. పరిస్థితి ఇలాగే ఉంటే వడదెబ్బ తగులుతుందేమోనని భయ మేస్తుంది. అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

ప్రచారం నిర్వహిస్తున్న మూలం రమేష్

ప్రజలపక్షాన నిలిచే 'సిపిఎం'ను ఆదరించండి

(మొదటి పేజీ తరువాయి)

సిపిఎం ఒక్క టే అన్నారు. కార్యక్రమంలో పి.సూర్య నారాయణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు అనిల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, కత్తి శ్రీనివాసులు, షేక్ మస్తాన్‌బీ, టి.శివ కుమారి, కె పెంచల నరసయ్య, గండవరపు శేషయ్య, బీపీ నరసింహ, కత్తి పద్మ, స్థానిక సిపిఎం నాయకులు, .టి .నారాయణ, ఆవుల.పెంచలయ్య, పసులుపులేటి. మల్లికార్జున, కె.సుబ్బారావు, బట్టేపాటి వెంకటేశ్వర్లు, అర్.శ్రీనివాసులు, కర్తం. బాబు,కత్తి.చిన్న, గోతం.మురళి, కొండయ్య, పిండి కొట్టు. శ్రీనివాసుల, శేషయ్య, నాగరాజు,గుణ సుధ, పి.ప్రవీణ్, సాయి గణేష్, మని, ఆదిలక్ష్మి, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి..!

ప్రజాశక్తి-కందుకూరు

మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న మంచి వ్యక్తులను ఆశీర్వదించి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. కందుకూరులోని వెంగమాంబ ఫంక్షన్ హాలులో టిడిపి ఆధ్వర్యంలో నియోజకవర్గ పాస్టర్ల ఆత్మీయ సమావేశం మంగళవారం జరిగింది. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి కూటమి తరుపున ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్నికల్లో విజయం సాధించాలని ఆశీర్వదించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి ఎన్‌డిఎ కూటమిలో చేరటంపై కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మొద్దని సూచించారు. సమావేశాలు, ఫంక్షన్లు నిర్వహించుకునేందుకు వీలుగా కందుకూరు పట్టణంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని చెప్పారు. కందుకూరు మున్సిపాలిటీతో పాటు కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల పాస్టర్ల అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.రెవరెండ్ ఆలూరి కాలేబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గోనుగుంట వెంకటేశ్వర్లు(తిమోతి), పాస్టర్లు సిహెచ్ బాలసుందరం, శ్యామ్ డానియేలు, అంతోనిబాబు, గడ్డం జాన్, పేముల జనార్దన్ రావు, ఇమ్మానియేల్, మహేష్, చిరంజీవి, అబ్రహం, సైమన్ బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య ఉన్నారు.

టిడిపి కూటమిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 19వ వార్డు గోకరాజుపాలెం వాసులు, మంగళవారం నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఇంటూరి నాగేశ్వరరావు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ సమక్షంలో పెద్ద ఎత్తున జనసేనలో చేరారు. మాజీ కౌన్సిలర్ దండే శ్రీని వాసరావు, మద్దిశెట్టి రవి ఆధ్వర్యంలో జనసేన కండువాలు కప్పుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షుడు ఉన్నం కష్ణమోహన్, జనసేన రూరల్ మండల అధ్యక్షులు గోకరాజు మదన్, జిల్లా సంయుక్త కార్యదర్శి డేగల దొరస్వామి నాయుడు, జనసేన సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి భాస్కర్, శిగా తిరుపాలు, బిజెపి నాయ కులు జొన్నాదుల రాఘవులు, గంటా శ్రీకాంత్, దండే ఏడుకొండలు, సుల్తాన్ భాష, హర్షద్, ఖాదర్ జానీ, షాహిద్, ఆబిద్, చదలవాడ కొండయ్య, వడ్డేళ్ళ రవిచంద్ర, అల్లం వెంకటేశ్వర్లు, గొంది నరసింగరావు, రావి వెంకటేశ్వర్లు, రావి జాలయ్య, ముట్టే రామారావు, సవిడిబోయిన వెంకటకష్ణ, పులి నాగరాజు, దివి శ్రీనివాసరావు, దివి కోటేశ్వరరావు, అమర రామలింగయ్య, నల్లూరి సింగయ్య, దివి కొండయ్య, దివి కోటేశ్వరరావు, బెల్లం వెంకటేశ్వర్లు, దివి శంకర్, దివి భాస్కర్, చేకూరి వీరాస్వామి ఉన్నారు.

'బుర్రా'ను కలిసిన ప్రజా ప్రతినిధులు

ఎంఎల్ఎ బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కలిసిన స్థానిక ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-కందుకూరు: పామూరు రోడ్డులోని వైసిపి కార్యాల యంలో ఎంఎల్ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను ఉలవపాడు మండల ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకం గాకలిసి మద్దతు తెలిపారు. బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ జగనన్న పంపిన సేవకుడిగా ప్రజలకు సేవ చేస్తానన్నారు. తనను కలిసినవారికి ధన్యవాదాలు తెలిపారు. ఎంఎల్ఎను కలిసినవారిలో జెడ్పిటిసి సిహెచ్ అరుణమ్మ, ఎంపిపి వాయాల మస్తానమ్మ, ఎంపీటీసీలు ఎం కీర్తి, ఏ వెంకట రమణయ్య, కత్తి సుగుణమ్మ, పోకూరి లక్ష్మి, నత్త మల్లికాంబ, కాటంరాయుడు అరుణమ్మ, గొల్లమూడి శ్రీహరి, సన్నిబోయిన మాధవరావు, యాటగిరి శ్రీనివాసులు,సయ్యద్ ఫైజుల్లా, వాకా రాధామాధవి, దాసరి రవణమ్మ, సయ్యద్ ఫైయాజులఉన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోరుతూ ఆయన సతీమణి సౌజన్య 37 రోజుల నుంచి ప్రచారం సాగిస్తున్నారు. మంగళవారం 18వ వార్డు చైతన్య స్కూల్ ప్రాంతంలో కోటారెడ్డి హాస్పటల్ సమీపంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సౌజన్యకు స్థానికులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

టిడిపిలో చేరికలు :

ఎన్నికల ప్రచారం సందర్భంలో 19 వార్డుకు చెందిన పలు కుటుంబాలు వారు సౌజన్య సమక్షంలో టిడిపిలో చేరాయి. షేక్ సంధాని, ఎస్దాని, రబ్బాని, హర్షద్, షాకీర్, షాహిద్, ఆరిఫ్, జావేద్ ఖాన్, ఫిరోజ్, సయ్యద్ జావిద్, కుతుబ్, అఫ్రోజ్, కాలేషా, వెంకటేశ్వర్లు కుటుంబాల వారు పార్టీలో చేరారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో 18వ వార్డు అధ్యక్షుడు నరగ జయకష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, నియోజ కవర్గం ఐటిడిపి అధ్యక్షుడు షేక్ మున్నా, చిడిపోతు కోటేశ్వరరావు, వడ్డివల్లి మాధవరావు, సోమినేని మల్లికార్జున, దివి వెంకటేశ్వర్లు, బిట్రా శ్రీనివాసులు, చెరుకూరి కోటేశ్వరరావు, గల్లా శ్రీనివాసరావు, చిడిపోతు రామానాయుడు, అమర రావ ఎలింగయ్య, అత్తంటి మాధవరావు, జంపాల శ్రీకాంత్, షేక్ అబ్దుల్ ఫాజిల్, ఉన్నం కష్ణమోహన్, షేక్ బాబు, షేక్ రాహుల్, నాగరాజు సింగ్, ముప్పవరపు వేణు, గుమ్మా శివ ఉన్నారు.

విద్యార్థులకు ర్యాంకులు

ప్రజాశక్తి-కందుకూరు : ఐఎన్‌టిఎస్ఒ రెండో దశ ఫలితాలలో స్థానిక కోటారెడ్డి నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఆలిండియా ర్యాంకులు సాధించారు. ఒకరికి ప్రథమ బహుమతి, ఇద్దరు తృతీయ బహుమతులు, ఒకరికి ఐదో బహుమతి రాగా 55 మందికి కన్సొలేషన్ బహుమతులు సాధించారు. 118 మంది గోల్డ్ మెడల్స్ సాధించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థి కి టాబును కందుకూరు ఎంఇఒ సుబ్బారెడ్డి అందజేశారు. శ్రీ చైతన్య స్కూలు ప్రిన్సిపాల్ బి.సురేష్ మాట్లాడుతూ స్కూలు సిలబస్, కరికులం, విద్యాప్రణాళికల వల్ల అద్భుత ఫలితాలు వచ్చాయన్నారు. సత్తాచాటిన విద్యార్థులను అర్ఐ అనిల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసులు, డీన్ .బ్రహ్మయ్య అభినందించారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి -ఉలవపాడు

ఉలవపాడు టిడిపి కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వైసిపిని వీడి టిడిపిలో చేఆరు. కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరావు సమక్షంలో మాజీ సర్పంచి దార్ల కోటేశ్వర రావు, జి.బి హెచ్ బ్రహ్మయ్య, పెద్దినేని కొండప్ప నాయుడు, సురేందర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వైయస్సార్ పార్టీ మీద విరక్తి చెంది టిడిపిలో చేరుతున్నట్టు తెలిపారు. మండల పరిధిలో ఆయన సమక్షంలో చాలామంది కార్యకర్తలు నాయకులు పార్టీలో చేరారు. మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని తెట్టు చెక్‌పోస్ట్ దగ్గర శింగరాయకొండ నుంచి కావలి వైపు వెళుతున్న మినీ లారీ నుంచి 59 బస్తాలు రేషన్ బియ్యాన్ని చెక్ పోస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుడ్లూరు లోని రెవెన్యూ అధికారులకు మంగళవారం సాయంత్రం అప్పగించారు. డిటి ప్రసాదు అక్రమంగా తరలిపోతున్న బియ్యాన్ని స్వాధీనం చేసుకొనామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

రూ.10.85లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎస్‌పి కె.ఆరీఫ్ హాఫీజ్ ఆదేశాలను అనుసరించి పోలీసు సిబ్బంది, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అడ్డుకట్ట వేశారు. తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న నవాబ్ పేట పరిధిలో రూ. 5 లక్షలు, అల్లూరు పరిధిలో రూ. 1,85,500/-, మనుబోలు పరిధిలో ఒక లక్ష నగదు, బుచ్చి పరిధిలో రూ. 3 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

నామినేషన్ల స్వీకరణ ట్రయల్‌రన్

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికలకు ఈనెల 18 నుండి నామినేషన్ల ఘట్టం ప్రారంభమవుతుండడంతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ నేతత్వంలో నామినేషన్ల ట్రయల్‌రన్ విజయవంతంగా నిర్వహించారు. కలెక్టరు చాంబర్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు నామినేషన్ల స్వీకరణ ట్రయల్ రన్ చేపట్టారు. నామినేషన్ ప్రాసెస్ చేయడానికి తగిన సిబ్బందిని నియమించుకుని నామినేషన్ పరిశీలించారు. ఆ నామినేషన్ వేసిన వ్యక్తికి సంబంధించిన ఓటర్ల జాబితా పరిశీలన, ప్రతిజ్ఞ, ఫీజు చెల్లింపు పత్రాలు అన్ని కాలమ్స్ పూర్తి చేయడం క్షుణ్ణంగా పరిశీలించారు. ఇన్‌చార్జి డిఆర్‌వో బాపిరెడ్డి, ఎఆర్‌వో శ్రీనివాస్ ఉన్నారు.

ప్రజాశక్తి
బుధవారం 17 ఏప్రిల్ 2024

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-విడవలూరు:కోవూరు నియోజకవర్గం, విడవలూరు మండలం, దంపూర్ పంచాయతీలో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తల అభిమానులతో కలిసి గడప గడపకి వెళ్లి ఈ నాలుగున్నర ఏళ్ల జగనన్న ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల గురుంచి వివరించి మేనిఫెస్టో కరపత్రాలు అందించి ఇచ్చిన మాట ప్రకారం 2024 వైసిపి ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన వెంటనే హామీలు ఆన్ని నెరవేరు స్తామని భరోసా ఇస్తూ చేసిన మంచిని చూసి రాబోయే ఎన్నికల్లో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కి ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డిలకు ఓటు వేయాలని కోరిన నల్లపురెడ్డి రంజిత్ కుమార్ రెడ్డికోరారు.

మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి-విడవలూరు: నార్తురాజు పాలెం గ్రామంలో మహా లక్ష్మమ్మ వీధి రైటర్ తోపు ఉధతంగా సాగుతున్న ఎన్నికల ప్రచారం కోవూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రెడ్డి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రజల్లో అపూర్వ స్పందన రావడం, ఈసారి కచ్చితంగా సైకిల్ గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు భయపడకుండా బహిరంగ బహిరంగ చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఇరువూరు శ్రీధర్ రెడ్డి, కరగటం మల్లికార్జున్, బండి అనిల్ కుంబ్లే, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

In The Court of The III rd Additional District Judge : Nellore
G.W.O.P.No.122/2024

Mamidi Ramadevi - Petitioner
Vs
Nil - Respondent

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా ఈ నెంబరున పిటిషనరుకు కుమారులైన 1. **మామిడి హరీష్,** తండ్రి లేట్ **మామిడి వెంకట రమణయ్య @ వెంకట రావు, 2.మామిడి ధనుష్,** తండ్రి లేట్ **మామిడి వెంకట రమణయ్య@ వెంకటరావు** అను వారలు ఇరువురు వయసుల రీత్యా మైనర్లుగా ఉన్నందున సదరు మైనర్లుకు ఈ నెంబరున పిటిషనరు తల్లియై ఉన్నందున వారిరువురూ పిటిషనరు సంరక్షణ, పోషణలో ఉంటూ ఉన్నందున, పిటిషనరు గార్డియన్‌గా వ్యవహరించుచు న్నదని సదరు మైనర్లకు ఈ పిటిషనరు తప్ప ఇంక వేరెవ్వరూ గార్డియన్‌గా లేరని యీదిగువ కనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తులలో సదరు మైనర్లుకు చెందిన భాగములను విక్రయించుటకు పర్మిషన్ కోరి పిటిషనరు Section 29 of Guardian and wards Act ప్రకారం పిటిషను దాఖలు చేసుకొన్నందున **తేది: 29-04-2024** కి వాయిదా వేయబడి ఉన్నది. కనుక యింద విషయమై ఎవ్వరికైననూ ఆక్షేపణలు ఉన్నయెడల ఆరోజు **పగలు గం॥ 10.30 లకు** పై కోర్టులో హాజరై తెలిపుకోవలెను.

Petition Schedule Property

SPSR Nellore District Registration, Kavali Sub Registration, Kavali Mandal, Kavali Municipality area, Kavali Bit II, Kavali Town, 11th ward Ambetkar Nagar, near to the house bearing Door No.11-21-15, 1/3rd share in the 18 Ankanams and 15 square feets site or 145.6 square yards in S.No's 1198/1, 1198/2 with plot No.4 within the following boundaries. **East :** Road with measurements 23 feets and 4 inches. **South :** Site of plot No.5 with measurements 52 feets, **West :** Site of plot No.10 with measurements 27 feets, **North:** Road with measurements 52 feets and 3 inches.

and 1/3 rd share in plot No.5 In extent of 19 Ankanams and 49 square feets or 157.4 square yards with in the following boundaries. **East :** Road with measurements 27 feets and 4 inches. **South :** Site of plot No.6 with measurements 51 feets and 8 inches, **West :** Plot No.11 with measurements 27 feets and 4 inches., **North:** Plot No.4 with measurements 52 feets. 1/3 rd share in total 303.1 square yards site including all easementary and passage rights.

ఇట్లు
పోట్లూరు శ్రీనివాసులు, బి.ఎస్‌సి., బి.ఎల్.,
అడ్వకేట్, కావలి, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

ముస్లిం మైనార్టీల సమావేశం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కసుమూరు పంచాయతీ కేఎంసి రిసార్ట్‌లో ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు, సోదరులు ముస్లిం సంప్రదాయానికి అనుగుణంగా టోపీ ధరించి వారితో మమేకమై ముస్లిం సోదరులందరూ సోమిరెడ్డికి శాలువాతో సన్మానించి సోమిరెడ్డి నాయకత్వం వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి లో ముస్లిములు అణిచివేతకు గురయ్యారని వైసీపీ పాలనలో దుర్మార్గాలు అరాచకాలు నిలువుగా సర్వేపల్లి పుటల్లోకి ఎక్కింద న్నారు.మే 13 జరిగే ఎన్నికలలో కాకాణికి ముస్లిం మైనార్టీలు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. సర్వేపల్లి లో ముస్లిం మైనార్టీలకు ఏ ఇబ్బంది రాకుండా వారికి అండగా ఉంటానన్నారు.నారా చంద్ర

మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

బాబు నాయుడు ముస్లిం మైనార్టీలకు తుల్కాన్ పథకం, రంజాన్ తోఫా,వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే, సిఎం జగన్మోహన్ రెడ్డి వాటన్నిటిని తొలగించారన్నారు. ముస్లిములకు సంక్షేమ పథకాలు మైనారిటీ కార్పొరేషన్ లేకుండా చేసిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. సర్వేపల్లి నియోజక వర్గంలో ముస్లిం మైనార్టీలు బడుగు బలహీన వర్గాలపై జరిగిన దాడులు దౌర్జన్యాలు ఎన్నడూ చూడలేదని అల్లిపురంలో ముస్లిం మైనారిటీల మధ్య పెరిగాను కాబట్టి వారి కష్టనష్టాలు తనకు బాగా తెలుసుఅని అన్నారు.విజయానికి ముస్లిం సోదరులు అందరూ సహకారం అందించి మద్దతుగా నిలవాలని అని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్, మన ప్రధాన కార్యదర్శి వల్లూరు రమేష్ నాయుడు, జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, ముస్లిం మైనార్టీ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ అగ్నిమాపక పక్షోత్సవాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని ప్రముఖ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారు ఎస్.ఇ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కంపెనీలో మంగళవారం అత్యంత ఘనంగా జాతీయ అగ్నిమాపక సేవా పక్షోత్సవాలు జరిగాయి. కంపెనీ ఓ అండ్ ఎం విభాగాధిపతి సునీల్ కుమార్ గుప్తా ఈ పక్షోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఇఐఎల్ ప్రతినిధులు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అగ్నిమాపక దళం ప్రజలకు చేయూత అందిస్తోందని పేర్కొన్నారు. సమీపంలోని గ్రామాల నుండి అగ్నిమాపక లేదా వైద్య అత్యవసర కాల్ వచ్చిన వెంటనే ఎస్ఈఐఎల్ స్పందిస్తోందని తెలిపారు. సిబ్బంది, అంబులెన్స్, అగ్నిమాపక టెండర్ (వాహనం) పంపుతూ ప్రజల అమూల్యమైన ప్రాణాలను, విలువైన ఆస్తులను కాపాడుతోందని చెప్పారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) లో భాగంగా ఎస్ఈఐఎల్ తన సేవలను

విస్తరిస్తోందని తెలిపారు. గత సంవత్సరం ఎస్ఈఐఎల్ కి 92 అంబులెన్స్ కాల్స్, తొమ్మిది అగ్ని ప్రమాద (ఫైర్) కాల్స్ వచ్చాయని తెలిపారు. ఇటీవల వరకవిపూడి గ్రామంలోని అంకయ్య అనే వ్యక్తి నివాసంలో అగ్ని ప్రమాదం సంభవించిన సమాచారం ఎస్ఈఐఎల్ బందానికి అర్ధరాత్రి అందిందని, ఈ నేపథ్యంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా హుటాహుటిన ఎస్ఏఐఎల్ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేసి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సమీపంలోని ఇళ్లకు మంటలు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అదుపు చేసిందని తెలిపారు. ఎస్.ఈ.ఐ.ఎల్ లో జాతీయ అగ్ని మాపక సేవా పక్షోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

జగన్మో హన్‌రెడ్డి పరిపాలనలో. .రాష్ట్రంలోని ఏ ఒక్కరికి ఉద్యోగాలు రావని...ఒక్క నారా చంద్రబాబు నాయుడుతోనే యువత భవిష్యత్తు గ్యారెంటీ అని...మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొ న్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా... ఆయన నెల్లూరు నగరం 9వ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా నారాయణకి అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని ఇంటిం టికెళ్లి...2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివద్ధిని ప్రజలకి తెలియజేశారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన టీడీపీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడి యాతో మాట్లాడారు. ఈ రోజు పర్యటనలో జాఫర్ కెనాల్ పక్కన ఉన్న ఇళ్లను విజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ డివిజన్ చాలా వరకు చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారని. మరి కొందరు యువకులు బీటెక్, ఎంబీఏలు చేసి ఉన్నారని..వారందరూ కూడా ఉద్యో గాలు కోసం ఎదురు చూస్తున్నాంశె న్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన జరిగితే...రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఉద్యోగాలు రావని వైసీపీ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు.

ప్రధానంగా ఉద్యోగాలు రావాలంటే...అన్నీ రంగాలు డెవలప్ కావాలన్నారు. రియల్ ఎస్టేట్ బాగా జరగాలని, అదే విధంగా వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని బాగా చేయాలని...అదే విధంగా అధికంగా రాష్ట్రంలో పరిశ్రమలు రావాలని వస్తేనే...ఉద్యోగాలు వస్తాయ న్నారు. ఏ డివిజన్ కెళ్లినా... మాకు డ్రెయిన్లు వద్దు...రోడ్లు వద్దు.. .ఇంకే వద్దు... మా పిల్లలకి ఉద్యోగాలు లేవని...మీరైనా వచ్చి మా వాళ్లకి ఉద్యో గాలు ఇప్పించాలని అడుగుతున్నా రన్నారు. ఏ తల్లిదండ్రులైనా తమ పిల్ల లకు ఉద్యోగాలు వచ్చి మంచి పొజిషన్‌లో ఉండాలని కోరుకుంటారన్నారు. ఇవన్నీ కావాలంటే...రాష్ట్రంలో డెవలప్‌మెంట్ ఉండాలన్నారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నామని... ప్రజలందరూ మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ కి గుర్తుకి ఓటేసి...గెలిపించాలని అభ్యర్థించారు.

వరిగొండలో 'కాకాణి'కి ఊహించని షాక్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని వరిగొండలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఊహించని షాక్ తగిలింది. పంచాయతీలోని బిసిలంతా తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. మంగళవారం వరిగొండ గ్రామంలో టీడీపీ బిసి జయహో కార్యక్రమం జరిగింది. పిఏసిఎస్ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చినబాబి రెడ్డి), ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి కుడుముల నాగేశ్వరావు (కెఎన్ఆర్), ఏపూరు కష్ణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ప్రభుత్వం, ముఖ్యంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ఘాటు విమర్శలు సంధించారు. కాంతారా సినిమాలో విలన్ పాత్రను తలదన్నేలా సర్వేపల్లిలో కాకాణి అరాచకాలు సాగుతున్నాయని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. కక్షసాధింపులు, అరాచకాలు, అక్రమ కేసులకు నెలవుగా సర్వేపల్లిని మంత్రి కాకాణి మార్చేశారని విమర్శించారు. గత ఎన్నికల్లో దించినట్లు గోవర్ధన్ రెడ్డి మళ్లీ గోవా నుంచి లారీల కొద్ది కల్తీ మద్యం డంప్ చేశారన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. మంత్రి కాకాణితో పాటు ఆయనను అనుసరించే నాయకులు, కొందరు అధికారులు ప్రజల పట్ల అమానుష్యంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు.

టీడీపీలో చేరిన వంద కుటుంబాలు :

స్థానిక నాయకులు ఏపూరు కృష్ణ సారథ్యంలో వందకుపైగా వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి చంద్రమోహన్ రెడ్డి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

సోమిరెడ్డికి ఘన స్వాగతం :

బీసీ జయహో కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా భారీ సైజ్ గజమాలతో సోమిరెడ్డిని సన్మానించారు. అడుగడుగునా మహిళలు చంద్రమోహన్ రెడ్డికి నీరజనాలు పలికారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర,సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి టీడీపీ కార్యకర్తలు, నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి విజయసాయిరెడ్డి

కూరగాయల మార్కెట్‌ను అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నగరంలోని మద్రాసు బస్టాండ్ సమీపంలో గల ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ ను అధునిక సదుపాయలతో అభివృద్ధి చెస్తామని విజయసాయిరెడ్డి అన్నారు.కూరగాయల మార్కెట్ లో మంగళవారం ఉదయం నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు రూరల్,సిటీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఖలీల్ అహ్మద్, పార్టీ నాయకులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మేయర్ పొట్లూరి స్రవంతి,ఆనం జయకుమార్ రెడ్డి తదితరులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరంతా స్థానిక వ్యాపారులు, కొనుగోలు దారులు, కార్మికులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.

౨

ఇండియా ఫోరమ్‌తోనే దేశాభివృద్ధి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఇండియా ఫోరమ్‌లోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశవ్యాప్తంగా అభివృద్ధి సాధ్యపడుతుందని నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఇండియా ఫోరం ఉదయగిరి ఎంఎల్‌ఎ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి, సిపిఎం నాయకులతో కలిసి రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్‌లో బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి గురించి తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తరుణంలో ఎక్కువసార్లు ఉదయగిరికి పర్యటించేవాడినని ఇక్కడ సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో నిర్వహించబడుతూ ఉండేవని ప్రస్తుతం ఆ హాస్టళ్లన్నీ తీసేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు భూ పంపిణీ అనే ఒక మహోన్నత కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగితే ఎక్కువ శాతం ఉదయగిరి ప్రాంత రైతు కూలీల మీద దృష్టి పెట్టి భూ పంపిణీ చేశామన్నారు. కానీ ఇప్పటివరకు వాటికి నీటి వసతి కల్పించలేక రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. టిడిపి, వైసిపిలు ప్రజా సంక్షేమాన్ని పక్కదారి పట్టించాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రస్తుతం ఉన్న బిజెపి ప్రభుత్వం కుల మతాలను రెచ్చగొడుతూ అధికారం చేజిక్కించుకోవడం కోసం ప్రజలను విభజిస్తున్నారన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాలి నడకన ప్రయాణం చేసి అనేకమంది నిరుపేదలను కలిసి వారి కష్టసుఖాలు

మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు

తెలుసుకున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని తాను నెల్లూరు ఎంపిగా పోటీ చేసే క్రమంలో ప్రజల దగ్గరకు వెళుతున్నాను ఏం చెప్పాలని అడిగినప్పుడు ఆయన ఐదు హామీలను ప్రజలకు ఇవ్వమని చెప్పారన్నారు. ప్రతి పేద కుటుంబ మహిళకు నెలకు రూ.8500 అకౌంట్‌లో జమవుతాయని, ఉపాధి హామీ పథకంలో పని చేసే రైతు కూలీలకు రోజుకు రూ.400 వేతనంగా నిర్ణయించబడుతుం దని, రైతు పండించిన పంటకు పెట్టుబడికి రెట్టింపుగా గిట్టుబాటు ధర కల్పించి లాభం చేకూరుస్తామని, నిరుద్యోగ యువతీ యువకులు కోసం శిక్షణ తరగతులు నిర్వహించి సంవత్సరానికి ఒక లక్ష రూపాయల ఒక లక్ష రూపాయల ఉపకార వేతనం అందించి ఉద్యోగాలు ఇప్పిస్తామని, కులాలు ఉప కులాలుగా జన గణన చేసి వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని గుర్తించి వారి అభివృద్ధికి రామేశ ప్రకారం వారికి అందాల్సిన ప్రభుత్వ ఫలాలు అందజేస్తామని ఈ హామీలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని నిరుపేదలు పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేసే ముందు ఒకటే ఆలోచించాలని స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఈ భారతదేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ఉందని, తిరిగి రాహుల్ గాంధీ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులు బాగుపడతాయని, తాగు, సాగునీరు అందుతుందని ఆయన హామీనిచ్చారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి సోము అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా వామపక్షాలు కలిసి వస్తున్నాయని ఈ నియోజకవర్గంలో నిర్మించిన చెరువులన్నీ ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిర్మించిందన్న విషయం అందరికీ తెలుసని తెలిపారు. ఆ చెరువులకు తెలుగుదేశం కానీ వైసిపి కానీ నీళ్ల అందించిన దాఖలాలు లేవని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన సీతారాం సాగర్ ప్రాజెక్టు నిర్మించి నియోజకవర్గంలోని ప్రతిపల్లెకు తాగు సాగునీరు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ బిజెపి నియంతృత్వ పోకడలను దుయ్యబట్టారు. దేశ అభివృద్ధి దేశ ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టిన బిజెపి ప్రభుత్వం మత రాజకీయాలు నడుపుతూ ప్రజాస్వామ్యాన్ని మంట కలుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాన్ని కాపాడు కోవాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాపు విజయ, సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ బాషా, కాంగ్రెస్ నాయకులు సుందర్ రెడ్డి, ఉదయగిరి మాజీ ఎంపిపి సత్తెనపల్లి బాలయ్య, గిద్దలూరు మండల కార్యదర్శి మల్లికార్జున, వింజమూరు మండల నాయకులు భాస్కర్, వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.

'పసుపులేటి'కి మద్దతు

ప్రజాశక్తి-బిట్రగుంట

అల్లూరు మండలం నార్త్‌మోపూరు గ్రామానికి చెందిన 150 కుటుంబాలు పసుపులేటి సుధాకర్‌కు మద్దతు పలికాయి. బోగోలలోని ఆయన నివాసానికి చేరుకొని తమ సంపూర్ణ మద్దతు సుధాకర్‌కు ప్రకటిస్తున్నట్లుగా వెల్లడించారు. వారందరికీ పసుపులేటి సుధాకర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. నిస్వార్థంగా తమ గ్రామాల్లో గడిచిన పదేళ్లుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న పసుపులేటి సుధాకర్‌కు అండగా నిలబడి పార్టీలకు అతీతంగా గెలిపించుకుంటామని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ ఏ పార్టీ తనకు పార్టీ టికెట్ ఇవ్వకపోయినా ప్రజలు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారన్నారు. ప్రజలే నేరుగా తమ వద్దకు వచ్చి తామే తనను గెలిపించుకుంటామని చెబుతున్నారన్నారు. తన సొంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదని, భారీ మెజారిటీతో తాము గెలుపొందబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కావలి నియోజకవర్గ వ్యాప్తంగా తనకు వస్తున్న ఆదరణ చూస్తుంటే ఆనందంగా ఉందని, కావలి అభివృద్ధికి ప్రతిఒక్కరూ తనతో పాటు కలిసి అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వర్లు, కృష్ణ, నార్త్‌మోపూరు వాసులు, పసుపులేటి సుధాకర్ యూత్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడు మండలం ఇర్లపాడు గ్రామానికి చెందిన 100 టిడిపి కుటుంబాలు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరాయి. మంగళవారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో మర్రిపాడు మండల నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి ఎంఎల్‌ఎ మేకపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తామని, ఆత్మకూరు అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. వారివెంట మండల జెసిఎస్ కన్వీనర్ మోహన్ రెడ్డి, రుద్దుగుంట జయరాం రెడ్డి, ఓబుల్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మాధవరెడ్డి ఉన్నారు.

పోలింగ్ నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-వరికుంటపాడు

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సెక్టోరల్ అధికారులు మండల సహాయ ఎన్నికల అధికారి అరుణాదేవి, ఎంసిసి నోడల్ అధికారిని తోట వెంకట కృష్ణకుమారి బిఎల్‌ఒలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై 100శాతం అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్నందున బిఎల్‌ఒలతోపాటు అధికారులు ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వసతులను సంబంధిత అధికారులు పరిశీలించుకోవాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని తోటల చెరువుపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

పల్లిపాడులో ప్రచారం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని పల్లిపాడు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం కోవూరు ఎంఎల్‌ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లిపాడు గ్రామస్థులు ప్రశాంతిరెడ్డికి గజామలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 సార్లు ఎంఎల్‌ఎగా గెలిచిన ప్రసన్నకుమార్ రెడ్డి పల్లిపాడు గ్రామస్తుల అతిపెద్ద సమస్య అయిన పెన్నా రివిట్‌మెంట్ వాల్ సమస్యను తిర్చుకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కమిషన్ల పనులు తప్ప ప్రజాసమస్యల పనులు ప్రసన్న కుమార్ రెడ్డి చేయరన్నారు. పల్లిపాడు గ్రామ అభివృద్ధిలో తమ పాత్ర కీలకమన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పొలంరెడ్డి దినేష్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ఎఎస్‌పేట'లో ఎన్నికల ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్‌ఎ ఆనం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : వైసిపి తరఫున పోటీ చేస్తున్న ఇద్దరు నిందితులైన విజయసాయి రెడ్డి, విక్రమ్‌రెడ్డిలను ఓడించాలని ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళ వారం ఎఎస్‌పేట మండలంలోని గుంపర్లపాడు, గొల్లపేట, వేల్పులుగుంట, అక్బరాబాద్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆనంకు ఆయా గ్రామాల నాయకులు గజమాలలతో సత్కరిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఎస్‌పేట మండలంలోని గ్రామాల్లో గతంలో తాను చేసిన అభివృద్ధి తప్ప ఈ పది సంవత్సరాలలో మేకపాటి సోదరులు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మండలంలో గతంలో తాను వేసిన రోడ్లు తాను తెచ్చిన ఐటిఐ కాలేజీ, ఆదర్శ పాఠశాల, మోడల్ స్కూల్, సబ్ స్టేషన్‌లు తప్ప ఇతర అభివృద్ధి జరగలేదన్నారు. పది సంవత్సరాలు ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన మేకపాటి సోదరులు ఎలాంటి అభివృద్ధి చేయకపోగా ఈ ఎన్నికల్లో మళ్లీ కల్లీ బోల్లి కబుర్లు చెబుతూ ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎంపిగా చీప్ లిక్కర్ కేసులో దొరికిపోయి 16 నెలలు జైల్లో శిక్ష అనుభవించిన ఎ2 ముద్దాయి విజయసాయిరెడ్డి కావాలా లేదంటే తన సొంత నిధులతో ప్రతి గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి అందరికీ మంచినీళ్లు అందించిన అభివృద్ధి ప్రదాత కావాలో ఆలోచించుకోవాలన్నారు. అలాగే ఎంఎల్‌ఎగా రోడ్లు వేయకుండానే వేశామని బిల్లులు చేసుకొని క్రిమినల్ కేసుల్లో ఉన్న అభివృద్ధి పనులు చేయని విక్రమ్‌రెడ్డి కావాలో లేదంటే గతంలో ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసి సోమశిల ఉత్తర కాలువను ఎఎస్‌పేట మండలానికి అందించి నీటి కష్టాలను తీర్చిన తాను కావాలో మీరే ఆలోచించుకొని ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అబ్బూరు రమేష్ నాయుడు, టిడిపి నాయకులు కాటంరెడ్డి నరసింహారెడ్డి, నంది వివేకానంద రెడ్డి, పులిమి సుధాకర్ రెడ్డి, పెద్దబ్బీపురం సర్పంచ్ మాధవరెడ్డి, సిబివరం సర్పంచ్ నరసయ్య, మైనార్టీ నాయకులు ఖాజామియా, అఫ్జల్, నజీర్ పెద్ద ఎత్తున టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇస్కపల్లిలో 'రచ్చబండ'

ప్రజాశక్తి-మర్రిపాడు

మాట్లాడుతున్న మాజీ ఎంపి రాజమోహన్‌రెడ్డి

మండలంలోని ఇస్కపల్లి, రాజుల పాడు గ్రామంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి ముచ్చటించిన మాజీ ఎంపి మేకపాటి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రజలందరి కోసం సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశారని, మెట్ట ప్రాంతవాసుల లబ్ధి కోసం మేము కోరిన వెంటనే హైలెవల్ కెనాల్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం ఆయన ప్రారంభిస్తే ఆయన తనయుడు టన్నెల్స్ పూర్తి చేసిప్రజలకు సాగునీటిని, తాగునీటిని అందించారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అప్పట్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికి ప్రజలందరికీ గుర్తున్నాయని, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరిన్ని సంక్షేమ పథకాలను అందించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. 40యేళ్ల పాటు రాజకీయం చేసి 14యేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు చేసిన ఒక్క సంక్షేమ కార్యక్రమమైనా ప్రజలకు గుర్తుందా అన్నారు. అంతేకాక ఇచ్చిన హామీలను సైతం అమలు చేయకుండా అధికారం కోసం అన్ని పార్టీలను కలుపుకుపోతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో మళ్లీ టిడిపి తరఫున పోటీ చేస్తూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని విమర్శిస్తున్నారని, వారిని ఆత్మకూరు ప్రజలెవ్వరూ విశ్వసించవద్దని, మీ అందరి అభివృద్ధిని కాంక్షించే వారితో ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, మండల వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ ప్రసాద్ రెడ్డి, మండల బూత్‌లో మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, మండల ఎస్‌సిసెల్ నాయకులు రామకృష్ణ, వైసిపి నాయకులు చాగం శ్రీనివాసులు రెడ్డి, రసాల శ్రీనివాస్ యాదవ్, సిరిపిరి భాస్కర్ రెడ్డి, మేకపాటి చిన వెంగయ్య, రామచంద్రారెడ్డి, కొండయ్య, రామకృష్ణారెడ్డి, నారాయణ స్వామి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిహారిక ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం చేపట్టిన విస్తృత పర్యటనలో నిహారిక ప్రజాదరణ పొందారు. మంగళవారం స్థానిక పట్టణంలోని బిసి కాలనీలో ఎస్‌టి తదితర కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అమే విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె గడపగడప తిరుగుతూ రానున్న ఎన్నికల్లో తన మామ మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపి అభ్యర్థి విజయసారెడ్డిని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎంపిపి మూలె పద్మజావినయ్ రెడ్డి, జెడ్‌పిటిసి మోడీ రామాంజ నేయులు, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం, ఎంపిటిసిలు పెద్ద మస్తానీ, ఎస్దాని, గొల్లపల్లి తిరుపతయ్య, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్దాని, సర్పంచ్ అక్కి ప్రమీల భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ ముర్తుజా, ఎపిఎంఆర్‌పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు అశోక్, సామ్రాట్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో మంగళవారం మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి పేదలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముఖ్యమంత్రిజగన్ మోహన్‌రెడ్డిని మరువద్దన్నారు. నెల్లూరు ఎంపి అభ్యర్థిగా విజయ సాయి రెడ్డి, ఆత్మకూరు ఎంఎల్‌ఎ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డి పోటీలో ఉన్నారని వారిని గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వంలో పేదలు అభివృద్ధి చెందారన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, రామచంద్రా రెడ్డి, చెంచు కృష్ణారెడ్డి దశరథ రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల బకాయిలను చెల్లించాలి

సిడిపిఒకు వినతిపత్రం అందజేస్తున్న రజియా

ప్రజాశక్తి-ఉదయగిరి

అంగన్‌వాడీ కార్యకర్తలకు 42 రోజులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సిడిపిఒ పచ్చవ లావణ్యకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం స్థానిక సిడిపిఒ ప్రాజెక్ట్ కార్యాలయంలో సిడిపిఒ పచ్చవ లావణ్యకు ఉదయగిరి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు రజియా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మె కాలంలో 42 రోజులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేసవి సెలవులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుపుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేశ్వరావు, సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఫర్దీన్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : అంగన్‌వాడీ కేంద్రాల్లోని సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, అంగన్‌వాడీ ప్రాజెక్ట్ నాయకులు లక్ష్మి, సునీత మాట్లాడుతూ అంగన్‌వాడీలు నిర్వహించిన 42రోజుల సమ్మె కాలాన్ని జీతం అన్ని జిల్లాల్లో పడిన జిల్లాలో మాత్రం ట్రెజరీలో ఉందని, ప్రాజెక్టు డైరెక్టర్ చెబుతున్నారన్నారు. సమ్మె కాలంలోని జీతం వేయాలన్నారు. అలాగే 2నెలల నుండి ప్రీస్కూల్ పిల్లలకు కంది పప్పు సరఫరా చేయడం లేదని, కంది పప్పు సరఫరా చేయాలన్నారు. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. 2నెలలకు ఒకేసారి జరిగే ఆయాల సమావేశాలు ప్రాజెక్ట్ కేంద్రంలో జరపాలని, వేసవి కాలంలో ఇచ్చే సెలవులు కూడా మినీఅంగన్‌వాడీలకూ ఇవ్వాలన్నారు.

అనంతసాగరంలో..

మహిమలూరులో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలం మహిమలూరు గ్రామ పంచాయతీలో బాబు షూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, అలాగే ఆత్మకూరు నియోజవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పిహెచ్‌సి మాజీ చైర్మన్ వల్లూరు వెంకట రమణారెడ్డి, బిసిసెల్ నెల్లూరు పార్లమెంట్ కార్యదర్శి మద్దినేని నారాయణ, తెలుగు యువత నాయకులు ఎం.ప్రతాప్ రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జ్ బొలిగార్ల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి రవణమ్మ, మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ బాలకొండయ్య, మదినేన హరికృష్ణ, శీనయ్య, మెట్టుకూరు రాజగోపాల్ రెడ్డి, సిహెచ్.పెంచలయ్య, వెంకటరమణ, రామారావు, పెంచలరావు, సుబ్బయ్య, రమణయ్య, తిరుపతయ్య, పుల్లయ్య, రామారావు, వెంకటేశ్వర్లు, బొర్రా రమణయ్య, మాజీ ఎంపిటిసి కుంట రమేష్, మేకల సుధాకర్, కుంట పెంచల రావు, కుంట వెంకట రవణయ్య, కుంట ధనుజయ్, కుంట సతీష్, భాగది గంగాధర్, కుంట వెంకటయ్య, కుంట ప్రసాద్, ఇతరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో అభివృద్ధి

ప్రజాశక్తి-వరికుంటపాడు

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ అన్నారు. మండలంలోని గణేశ్వరపురం, నరసింహాపురం గ్రామాల్లో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, టిడిపి నాయకులు పేరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారానికి కాకర్ల సురేష్, మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపుతాయని, టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని, ఆర్‌టిసి బస్సులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందన్నారు. అంతేకాకుండా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సహాయం అందించే బాధ్యత టిడిపి తీసుకుంటుందని తెలిపారు. పారిశ్రామికంగా రాష్ట్రం వెనుకబడిందని, చదువుకున్న యువత ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉందని, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడంలో జగన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యారన్నారు. వైసిపికి ఒకసారి ఓటు వేసి అన్ని విధాల తీవ్రంగా నష్టపోయారని మరోసారి ఆ పొరపాటు చేయవద్దని, రాష్ట్ర అభివృద్ధి మన ప్రాంత అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అందుకే ప్రస్తుతం జరిగే ఎన్నికలలో ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఎంఎల్‌ఎ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్ర వెంకయ్య, ఉమామహేశ్వరరావు, జెడ్‌పిటిసి నాగేంద్ర, వైస్‌ఎంపిపి మధు, బాల గురవరెడ్డి, లక్ష్మీనారాయణ, నాదెళ్ల రాజా, కొండలరావు యాదవ్, లాబాన్, పందిటి శ్రీనివాసులు, వెంగయ్య, పి.రవి, వెంగళరావు, రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తూర్పు రొంపిదొడ్ల, డక్కునూరు, టి.కొండారెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, వేంపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న కాకర్ల సురేష్

ప్రత్యేకహోదా కోసం చైతన్య యాత్ర

ప్రజాశక్తి-కావలి

ఎపి పునర్విభజన చట్టం - 2021 ఆధారంగా సాక్షాత్తు పార్లమెంటులో హామీ పడ్డ ప్రత్యేకహోదాను సాధించుకోవాలని, ప్రజల్లో, రాజకీయ నాయకుల్లో చైతన్యం కలిగించేందుకు నెల్లూరు జిల్లా తానంచర్ల నుండి శ్రీకాకుళం వరకు జనచైతన్య యాత్ర చేపడుతున్నట్లు తెలియజేశారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉభయ తెలుగు రాష్ట్రాల నాయకురాలు విమలక్క, ఎ.ముల్సారు, డి.కృష్ణ, స్త్రీ విముక్తి సమాఖ్య నేతలు సుజ్ఞానమ్మ, బి.గంగరత్నం, పి.డి.ఎస్.యు. (విజృమ్భణ) నేత కె.సతీష్, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు షేక్.కరీంబాషా, ఎపి రైతు కూలి సంఘం నాయకులు కర్ణాకుల వీరాంజనేయులు తెలిపారు. మంగళవారం కావలి జర్నలిస్ట్ క్లబ్‌లో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చేపడుతున్న జన చైతన్య యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పరిస్థితుల్లో వ్యవస్థీకృతమైన అవినీతిని ప్రశ్నిస్తూ ఎన్నికల్లో పోటీపడుతున్న పార్టీలను ప్రజా సమస్యలపై నిలదీస్తూ తక్షణం ఆంధ్రప్రదేశ్‌కు స్పెషల్ స్టేటస్‌పై పార్టీలన్నీ హామీ ఇవ్వాలని కోరుతూ జరుగుతున్న జనచైతన్య యాత్రకు చేయూతనివ్వమని కోరుతున్నామన్నారు. ఈ యాత్రకు మద్దతునివ్వాలని అన్ని పక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న విమలక్క

వెంగళరావు నగర్లో వైసిపికి షాక్

ప్రజాశక్తి-కావలి

మాజీ టిడిపి సీనియర్ నాయకుడు, అటు మాను గుంట, ఇటు వంటేరు, మరోవైపు విష్ణు, అంతకంటే ముందు ప్రజలతో విస్తృత సంబంధాలు ఉన్న ప్రజానేత పంగా వెంగళ్ రెడ్డి పసుపులేటి చెంతకు చేరడం అధికార వైసిపికు భారీ షాక్ తగిలినట్లైంది. కావలిలో ఒక్క 25వ వార్డులోనే తనకంటూ 400కు పైగా ఓటు బ్యాంకు కలిగి ఉన్నాడు. 2013లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం, వైసిపిలతో విభేదించి స్వతంత్ర అభ్యర్థిని బరిలోకి దించి ఒక్క రూపాయి ఖర్చులేకుండా 400 ఓట్లు సాధించారు. అంతేకాదు తనకున్న విస్తృత పరిచయాలతో కావలి, ఉదయగిరి నియోజకవర్గాలలో వేలల్లో ఓటు బ్యాంకును ప్రభావితం చేసే శక్తి ఉంది. కావలి ఎంఎల్‌ఎతో మాజీ ఎంఎల్‌ఎ విష్ణు విషయంలో తీవ్రంగా విభేదించగా ఒక సందర్భంలో కేసుల వరకు వెళ్లినట్టు పలువురు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే విష్ణుతో కలిసి వైసిపికి వెళ్లలేక స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి చెంతకు చేరినట్టు పలువురు అంటున్నారు. వెంగళ్‌రెడ్డి విష్ణుతో వెళ్లక, వైసిపితో విభేదించి సుధాకర్ వద్దకు వెళ్లడం కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో చర్చనీయాంశమైంది.

పసుపులేటి వద్దకు చేరిన వెంగళ్‌రెడ్డి

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వైసిపి ఎలక్షన్ క్యాంప్ కార్యాలయంలో పార్టీ మారిన 24 గంటల లోపే తిరిగి తన అనుచరులను మంగళవారం తన పార్టీలోకి మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానించారు. పఠాన్ మహమ్మద్ హనీఫ్.(కావలి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు), తిరుమలరెడ్డి నిన్నటి దినం ఇండిపెండెంట్ అభ్యర్థి దగ్గరకు వెళ్లి వారు ప్రలోభం పెట్టిన ప్యాకేజీకి తాము దాసోహం అయ్యాం తప్పితే ఆ డబ్బులు కూడా తాము తీసుకో లేదు. విష్ణువర్ధన్ రెడ్డి అన్నను దూరం చేసుకోవడం తమదే పొరపాటు అయిందని తెలుసుకొని విష్ణువర్ధన్ రెడ్డి అన్నను క్షమించమని కోరుతున్నామని తిరిగి వైసిపిలో వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గోసల గోపాల్ రెడ్డి, పాలవల్లి పద్మనాభరెడ్డి, వంశీరెడ్డి, గోపి, కృష్ణంరాజు, రాజేందర్ రెడ్డి, అమృత మోహన్, షేక్ రఫీ బాబు, శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'ఆత్మకూరు'లో ప్యాకేజీ రాజకీయం చెల్లదు..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైసిపి తరఫున ఆత్మకూరు నుండి ప్రజాప్రతినిధులుగా గెలుపొందిన కొందరిని ప్రతిపక్ష పార్టీ నాయకుడు ప్యాకేజీల ఆశచూపి ప్రలోభాలకు గురించి ప్యాకేజీ రాజకీయం మొదలుపెట్టారని దాంతో ప్రజలే వారిని తీవ్రంగా విమర్శిస్తున్నారని ప్యాకేజీ రాజకీయం ఆత్మకూరు నియోజకవర్గంలో చెల్లదని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 15, 16 వార్డుల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డుల పరిధిలో ప్రచారానికి వచ్చిన ఎంఎల్‌ఎ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్డులో ముమ్మరంగా పర్యటించి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో 200 మంది ప్రజాప్రతినిధులు ఉన్నారని, వారిలో ఎంతమంది పార్టీలు మారారో ఏ విధంగా మారారో ప్రజలే గమనించాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు నీచ రాజకీయాలకు ఒడిగట్టారన్నారు. అయితే పార్టీ నుంచి వెళ్లిపోయిన ప్రజాప్రతినిధుల స్థానంలో వందల సంఖ్యలో ఎన్నోయేళ్లుగా టిడిపిలో కొనసాగుతున్న నాయకులు వైసిపిలో చేరారన్నారు. అనంతసాగరంలో జరిగిన వైసిపి ఆత్మీయ కార్యకర్తల సమావేశం విజయవంతమైందని, దాదాపుగా 50శాతం మండలంలోని ప్రజలందరూ ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారన్నారు. ఇలాంటివి ముందు నుంచే గమనించానని, సంవత్సరం ముందు ప్రకటించినప్పటికీ నియోజకవర్గంలోకి రాలేదని, నెల రోజుల క్రితం ప్యాకేజీ రావడంతో రాజకీయాలు చేస్తున్నారని, ప్రజలెవ్వరూ హర్షించలేని రాజకీయం చేస్తున్నారన్నారు. ఆత్మకూరుతో పాటు సమీప నియోజకవర్గాల్లో వైసిపి విజయావకాశాలు 8శాతం పెరిగాయని ఇటీవల జరిగిన సర్వేల్లో తెలిసిందన్నారు. పార్టీలు మారుతున్న వారు తప్పు చేశారని ప్రజలే స్పష్టం చేశారని, అమ్ముడుపోయేది ప్రజాప్రతినిధులే కానీ ఓటర్లు మాత్రం కాదన్న విషయం అందరికీ తెలుసన్నారు. ప్యాకేజీలు ఇచ్చి నాయకులను కొనుగోలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీ వారికి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేశారన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న 10 స్థానాల్లో 9 స్థానాల్లో వైసిపి తప్పక సాధిస్తుందని, ఒక్క స్థానంలో మాత్రం గట్టి పోటి మాత్రం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రలకు వస్తున్న ప్రజాస్పందన చూస్తేనే ఇది స్పష్టమవుతుందన్నారు. దానిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు రెచ్చగొట్టే విధంగా మాట్లాడి దాడి చేసేలా ప్రోత్సహించారన్నారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి నాయకుడిపై దాడి జరిగితే ప్రతిపక్ష టిడిపి, జనసేన నాయకులు సిఎం జగనే ఇలాంటి తనపై తానే దాడి చేయించుకున్నారని చెబుతున్నారని, దానిని బట్టి చూస్తే అధికారం కోసం వాళ్లు ఏమైనా చేస్తారనిపిస్తుంద న్నారు. ప్రజాక్షేత్రంలో జగనన్న ప్రజల మద్దతు ఉందని తెలిపారు. దాంతో 175 స్థానాల్లోనూ తప్పక వైసిపి నాయకులు తప్పక విజయం సాధిస్తామన్నారు. అంతకు ముందు మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో టిడిపి నుంచి వైసిపిలో చేరిన వారిని పార్టీ కండువాలు కప్పి ఎంఎల్‌ఎ మేకపాటి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, ఐ వి రమణారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, కొండ వెంకటేశ్వర్లు, జమీర్, రహీం, తదితరులున్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

నవమి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సీతారామపురం

ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు, వైసిపి నాయకులకు, కార్యకర్తలకు సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి, ఉదయగిరి నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలను తెలిపారు. శ్రీరామనవమి రోజున సీతారామ కళ్యాణాన్ని ప్రజలందరూ ఎంతో ఆనందంగా జరుపుకోవాలన్నారు.

నిందితులకు శిక్ష తగ్గించడం అన్యాయం

ప్రజాశక్తి-బిట్రగుంట

దళితుల శిరోముండనం కేసులో నిందితులకు శిక్ష తగ్గించడం అన్యాయం అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. బోగోలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ 1996వ సంవత్సరంలో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురంలో ఐదుగురు దళితుల్లో ఇద్దరు ఇసుక మాఫియాకు అడ్డ వస్తున్నారని కట్టేసి పోలీస్‌స్టేషన్‌లో గుండుగీసి ఊరేగించిన అప్పటి రామచంద్రాపురం ఎంఎల్ఎ తోట త్రిమూర్తులకు జరిగిన సంఘటనకు సంబంధించి విశాఖపట్టణం కోర్టు మంగళవారం 18నెలల శిక్ష తక్కువగా వేయడం దారుణమైన విషయమన్నారు. రాష్ట్రపతి విషయం కలుగచేసుకొని న్యాయంలో జాప్యం జరుగుతుందని మందలించడంతో నాలుగు నెలల నుండి విచారణ మొదలు పెట్టి ఇప్పుడు శిక్ష ఖరారు చేశారన్నారు. గుండుగీసి ఊరేగించిన కేసులో 18నెలల శిక్ష వేయడం డబ్బున్న వారికి ఒక చట్టం, డబ్బులేని వారికి ఒక చట్టంగా ఉంటుందన్నారు. గుండుగీసి ఊరేగించిన వారికి తోట త్రిమూర్తులు మనిషికి రూ.25లక్షల ఇస్తామని చెప్పినా బాధితులు కూటికి లేకపోయినా చస్తాం కానీ, గుండు గీసి అవమానించిన వారికి శిక్ష తప్పదని న్యాయం వైపు నిలబడడం సంతోషకరమన్నారు. 28 సంవత్సరాలు అధికార పార్టీ వారు వైఎస్ఆర్ పార్టీ వారు అటువంటి వారిని కాపాడటం 2024లో కూడా అతనికి సీటు ఇచ్చి నిలబెట్టడం దళితులను అవమానించడమే అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీకి ఒక చట్టం, డబ్బులేని వారికి ఒక చట్టం అయిందన్నారు. కోడి కత్తి శ్రీను కేసులో విచారణ లేకుండానే 5సంవత్సరాలు జైలులో శిక్ష అనుభవించారని తెలిపారు. ఈ విధంగా దళితులను ప్రభుత్వాలు అణిచివేస్తున్నాయన్నారు. దానికి నిదర్శనమే తోట త్రిమూర్తుల కేసు అన్నారు. దళితులను గుండుగీసి ఊరేగించిన కేసులో 10 సంవత్సరాలు శిక్ష విధించాలని ఎస్సి, ఎస్టి చట్టం చెబుతుందన్నారు. దళితులకు మరొకసారి అన్యాయం చేశారన్నారు. ఎక్కువ శిక్ష పడేదాకా పోరాడుతామన్నారు. కార్యక్రమంలో సాదు ప్రసాద్, ఆత్మకూరి తేజ, ఆనందం, దగ్గిరాల వేణుపట్లు, శేషయ్య, లింగం గుంట కోటయ్య, అనేక మంది పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

స్కూల్ మ్యాపింగ్ తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు

పాఠశాలలు విడిచి వెళ్లే విద్యార్థులకు స్కూల్ మ్యాపింగ్‌ను తప్పనిసరిగా చేయాలని మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కుర్రపల్లి నేలటూరు పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 1, 2 తరగతులు మాత్రమే నిర్వహించే మెర్జెడ్ స్కూల్స్, ఒకటి నుండి ఐదు తరగతులు వరకు నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు 2, 5, 7 లేదా 8 తరగతుల విద్యార్థులను వారు ఏయే పాఠశాలలో చదివారో.. ఆ పాఠశాలను తప్పనిసరిగా చైల్డ్ ఇన్ఫో సైట్‌లో స్కూల్ మ్యాపింగ్‌లో తప్పనిసరిగా చేయాలని సూచించారు. అదేవిధంగా 23వ తేదీ లోపల పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల ప్రగతిని వారివారి తల్లిదండ్రులకు తెలియజేసి విద్యార్థులకు ప్రోగ్రెస్‌కార్డులు ఇవ్వాలని ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎటు మార్కులను త్వరితగతిన ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. అదేవిధంగా మనబడి నాడు - నేడు పనులను నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా నేలటూరి ప్రాథమిక పాఠశాలలో ఆ గ్రామంలో దేవస్థానం నిర్మిస్తున్న కార్మికులు పాఠశాలలోని అదనంగా ఉన్న భవనంలో వసతి ఉన్నట్లుగా ఎంఇఒ దృష్టికి రావడంతో ఎలక్షన్ నేపథ్యంలో పాఠశాలలలో ఏ విధమైన బయటివారు వసతి ఉండకూడదని గ్రామస్తులకు ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో కుర్రపల్లి, నేలటూరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.సుభాషిణి, ఎస్‌కె షఫీ అహ్మద్ పాల్గొన్నారు.

పొగాకును పరిశీలిస్తున్న దృశ్యం

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 1093 పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 856పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 223పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎన్101 ఎన్‌బి110 సిఆర్ 12 ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న 14పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.250కాగా కనిష్ట ధర రూ.220, సగటు ధర రూ.230.04నమోదు కాగా, వేలంలో 17మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-సంగం

స్థానిక శివాజీ సెంటర్ నుండి వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డిలను గెలిపించాలని కోరారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుని ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జనార్దన్ రెడ్డి, ఆలయ చైర్మన్ రవీంద్ర బాబు, శివ, వేణు, శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన ముద్దుకృష్ణమరాజు

ప్రజాశక్తి-సీతారామపురం



నెల్లూరు ఎంపి వైసిపి అభ్యర్థి వేనుం బాక విజయ సాయిరెడ్డిని జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రెటరీ బాలగిరి ముద్దుకృష్ణంరాజు నెల్లూరులోని విజయసాయి రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థుల తరపున ముమ్మర ప్రచారం చేసి, జగనన్నకు తోడుగా అండగా నిలవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థులకు అత్యధిక మెజారిటీ వచ్చేలా పనిచేయాలని విజయసాయిరెడ్డి సూచించారని ముద్దుకృష్ణమ రాజు తెలిపారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని సోమశిల గ్రామంలోని సోమశిల ప్రాథమిక పాఠశాల, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల్లో మంగళవారం ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సోమశిల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆయన పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఉప్పలపాడు సమీపంలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

దయాకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సంగం మండల సీనియర్ వైసిపి నాయకులు తుంగా దయాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై నెల్లూరు అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతుండడంతో ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆయనను మంగళవారం పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లిన ఎంఎల్ఎ మేకపాటి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైసిపి నాయకులు ఉన్నారు.

టిఫిన్ సెంటర్ ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ సభ్యుల సహకారంతో కావలి పట్టణం తుఫాన్ నగర్లో భర్తను కోల్పోయి, ఇద్దరు చిన్న బిడ్డలతో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న నిరుపేద ఒంటరి మహిళ షేక్.షబానాకు వారి ఇంటి దగ్గరే రూ.24,200 వ్యయంతో మంగళవారం ఆమె స్వయం ఉపాధి నిమిత్తం తోపుడు బండిని ఏర్పాటుచేసి, దానిపై మొహిద్దీన్ టిఫిన్ సెంటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కావలి పట్టణం శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పి శ్రీధర్ -డాక్టర్ కె.రూప్నీ దంపతులు పాల్గొని మొహిద్దీన్ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు జి.కళ్యాణి, ఎంవిఎన్.ప్రసాద రావు, ఎం.అజిత్ బాబు, నేలటూరి.శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి శ్రీధర్ - డాక్టర్ కె రూప్నీ మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ సభ్యుల సహకారంతో నిరుపేద ఒంటరి మహిళైన షబానాకు స్వయం ఉపాధి నిమిత్తం టిఫన్ సెంటర్‌ను నిర్మించి నేడు వారి చేతులమీదుగా ప్రారంభోత్సవం చేయించడం తమకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. షబానా వ్యాపారంలో దినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఉన్నామని తెలిపారు. షబానాకు సంయుక్త సేవాసంస్థ ద్వారా ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం ఎక్కువ మొత్తంలో రూ.10వేల సాయం అందజేసిన ఒట్టూరు సుధాకర్ - చిత్ర కల్పన దంపతులకు, మిగిలిన నగదు అందజేసిన సంయుక్త సేవాసంస్థ సభ్యులకు హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.

ఒంటరిమహిళకు టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేసిన సభ్యులు

కష్టకాలంలోనూ సంక్షేమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, రూరల్ జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం అప్పారావు పాలెం గ్రామంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఎంపి విజయసాయి రెడ్డికి మద్దతుగా రూరల్ వైసిపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కరోనా సంక్షోభంలో కూడా రాష్ట్రంలో కనివిరుగని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా పేదవాడి ముఖంలో చిరునవ్వు చూపిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికి మాత్రమే చెందుతుందన్నారు. సొంత నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్తు వైస్‌చైర్మన్ ప్రమీల, సొసైటీ చైర్మన్ రవికుమార్ రెడ్డి, సర్పంచులు సతీష్, వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు లక్ష్మణ్ రెడ్డి, బాబుల్ రెడ్డి, గిరి నాయుడు, రమేష్, భాగమ్మ, కృష్ణయ్య నాయుడు, పూర్ణ చంద్రరావు, ప్రసాద్ నాయుడు, హజరత్ నాయుడు, గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం

అనంతసాగరం మండలం, గుడిగుంట పంచాయతీ, ఎగువపల్లి గ్రామాల్లో టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి, ఆనం రామనారాయణ రెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలంటూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టిడిపి మండల అధ్యక్షులు మునగపాటి సునీత సంగరాజు దశరథరాజు, సంగరాజు శ్రీనివాసులు రాజు, గుండెబోయిన విజయ్ కుమార్, మల్లి వినోద్, ఆర్ సాయి, కూరాకు మహేంద్ర, మాజీ మండల అధ్యక్షులు మునగపాటి సుబ్బరాజు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గూడూరు శ్రీకాంత్ రెడ్డి, గుడిగుంట పంచాయతీ సర్పంచ్ ముప్పాళ్ల నరసింహులు, ముప్పాళ్ల జనార్దన్ రాజు, గుట్టపల్లి శివయ్య నాయుడు, చిట్టిబాబు, నవీన్, వెంకటరెడ్డి, కాసా వెంకటేశ్వర్లు రెడ్డి, గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి : ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గంలో టిడిపి రోజురోజుకు బలహీన పడుతుంది. ముఖ్యంగా కావలి రూరల్ మండలం నారాయణపురం, సిరిపురం గ్రామానికి చెందిన 30మంది యువత టిడిపిని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ కమతం బలరాం ఆధ్వర్యంలో టిడిపికి చెందిన పరుసు గోపి, గండ్లూరి సాయికుమార్, పరుసు బలరాం, కిశోర్, శ్రీను, విఘ్నేష్, చరణ్, హేమంత్, కళ్యాణ్, భాను, సంతోష్, ఆనందరావు, శ్రీను పలువురు కార్యకర్తలు టిడిపికి గుడ్‌బై చెప్పి కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వచ్చామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించేందుకు తమవంతుగా పనిచేస్తామంటూ ముందుకొచ్చారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ప్రసాద్, ఈతముక్కల చంద్రశేఖర్ రెడ్డి (చందు), చైతన్య, ఆలూరు శంకరయ్య, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బిసిసెల్ ఎన్నికల కమిటీ సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ ఎన్నికల కమిటి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యాక్రమానికి జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు అజీజ్, డాక్టర్ ప్రసాద్, పివిఎన్ రావు, పొలిశెట్టి.. బీసీ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బలహీన వర్గాలకు వైసీపీ ప్రభుత్వం చేసిన ద్రోహంపై చర్చ జరిగిందని తెలిపారు. నందమూరి రామ రావు, నారా చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రంలో బలహీన వర్గాలకు 34శాతం రిజర్వేషన్ కల్పిస్తే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రిజర్వేషన్లు తొలగించారు. వైసీపీ పాలనలో దాదాపు బలహీన వర్గాల ప్రజలు 16800 పదవులు కోల్పోయారని తెలిపారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కొత్తగా బలహీన వర్గాలకు పదవులు కల్పించామని జగన్మోహన్ రెడ్డి చెబుతున్నారన్నారు. వాస్తవంగా వైసీపీ ప్రభుత్వంలో రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన 16,800 పదవులను


మాట్లాడుతున్న టిడిపి నాయకులు అబ్దుల్ అజీజ్

బలహీన వర్గాల ప్రజలు కోల్పోయారన్నారు. సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఎంపీపీలు, జెడ్పిసీలు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్ల వంటి పదవులు తొలగించారన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ. 80వేల కోట్లు దారి మళ్లించారు. బలహీన వర్గాలకు సంబంధించి 30 పథకాలు రద్దు చేశారన్నారు. బటన్ నొక్కడం వల్లే బలహీన వర్గాల ప్రజల బతుకులు బాగుపడ్డాయని జగన్మోహన్ రెడ్డి చెబుతున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో బహీలన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా అమలు చేస్తున్న పథకాల పేర్లు చెప్పమని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బలహీన వర్గాలను వైసీపీ ప్రభుత్వం అణిచివేస్తోందని మండిపడ్డారు. బలహీన వర్గాలను అభివృద్ధికి దూరం చేసిన వైసీపీ ప్రభుత్వం. బటన్ నొక్కి ఐదేళ్ల బలహీన వర్గాలను మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. అందుకే రాష్ట్ర ప్రజలు మే 13న ఈవిఎం బటన్ నొక్కి ఓడించాలని పిలుపునిచ్చారు.విశాఖ ఎయిర్ పోర్టులో కోడికత్తి డ్రామా ఆడారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి తన కేసును కూడా విచారించుకోలేని అసమర్థుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. కోడికత్తి శ్రీను తల్లి ఈ ఐదేళ్లు నా కొడుకు కి బెయిల్ ఇప్పించమని కోరారు. జగన్ రెడ్డి ఆడిన డ్రామా బయటపడుతుందని కోడికత్తిక్ శ్రీనుకి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడుతున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి.. జీవితాంతం నీ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అహర్నిశలు శ్రమించిన వివేకానంద రెడ్డి హత్యా ఎవరు చేశారు..! బాబాయి ని ఎవరు చంపారు..! వివేకానందరెడ్డిని మీరే చంపారని మీ చెల్లెలు ఇద్దరూ చెబుతున్నారు. .రాష్ట్రం కోడై కూస్తోందన్నారు. ఐపిఎస్ కమిషనర్ రాణా మాట్లాడారు. ఇప్పుడు సీఎంకు గులకరాయి తగిలితే కమిషనర్ రాణా సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. కమిషనర్ రాణాకి ఐపిఎస్ రద్దు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పోలీసులను అసమర్థులుగా చేశారు. ఎన్నికలు సక్రమంగా జరగాలంటే అసమర్థ అధికారులను తొలగించాలి.

నెల్లూరు అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నిరుద్యోగం లేని నెల్లూరు నా లక్ష్యమని, నెల్లూరు పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ప్రతి 6 నెలలకోసారి దేశంలోని వివిధ ప్రముఖ కంపెనీలకు ఆహ్వానించి జాబ్ మేళాలు నిర్వహిస్తామని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించే ప్రధాన లక్ష్యంతో జాబ్ మేళాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ మేరకు మంగళవారం నెల్లూరు రామ్మూర్తి నగర్ లో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో యువతతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి వారంలో ఒకసారి ప్రజాదర్బార్ నిర్వహిస్తామని అన్నారు.

ప్రచారం చేస్తున్న విజయసాయిరెడ్డి కుమార్తె

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలంతా పూర్తి సంతృప్తితో ఉన్నారని వైసిపి నెల్లూరు లోక్ సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు. ఇంటింటా ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. నెల్లూరు సిటీ, 48వ డివిజన్లో తల్లి సునంద రెడ్డి, స్థానిక పార్టీ నేతలతో కలిసి పార్టీ డివిజన్ ఇన్ఛార్జి సిద్దిక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయని, ప్రచారానికి వెళ్లిన ప్రతిచోటా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

సుపరిపాలన అందిస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు సిటీ నియోజకవర్గం 52 డివిజన్ పెద్ద తోట, రంగనాయకులపేట, తదితర ప్రాంతాలలో... మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి, ఎంపీ ,ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , పొంగూరు నారాయణలకు, మద్దతుగా గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ప్రతి ఇంటికీ కరపత్రాలను అందించి , గతంలో నారాయణ నగరంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ . రానున్న ఎన్నికల్లో నారాయణ, విపిఆర్, గార్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పేదల మహిళల సంక్షేమం, ఏడాదికి మహిళలకి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తారని తెలిపారు.

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో... మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర నారాయణ నెల్లూరు నగరం 45 డివిజన్లో పర్యటించారు. ముందుగా సింధూరకి స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. టిడ్కో గృహాలను నిరుపేదలకు అందిస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించేందుకు పరిశ్రమలను తీసుకొచ్చి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు శరణి అన్నారు.

టిడిపిలో భారీ చేరికలు

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు మండల పరిధిలోని పెద్ద పడుగుపాడుపాడు గ్రామంలో విన్నకోటి రాఖీ అధ్యక్షతన సార్వత్రిక ఎన్నికల ప్రచార బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు.. ఈ ప్రచార కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు మంగళ వాయిద్యాలతో బాణాసంచా కాల్చుతూ కర్పూర హారతులతో స్వాగతం పలికారు.. అనంతరం ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ కోవూరు నియోజకవర్గంలో కనీస అవసరాలు సహితం తీర్చలేని దుస్థితి ఈ అధికార ప్రభుత్వం దన్నారు. అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒక తల్లిగా నేను అర్థం చేసుకోగలను బిడ్డకు ఉపాధి లేక పడుతున్న బాధను, రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చాక తప్పకుండ కిసాన్ సెజ్, సుగర్ ఫ్యాక్టరీ లకు సంబంధించి కేంద్రం నుండి నిధులు తెప్పించి పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని మాటిచ్చారు.కార్యక్రమంలో విన్నకోటి రాఖీ, నాసిర్, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, జక్కం రెడ్డి కృష్ణారెడ్డి, సూరిశెట్టి శ్రీనివాసులు, బాలరవి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరత్నం మృతదేహానికి నివాళులు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని బిజ్జంపల్లి బిసి కాలనీకి చెందిన వెంకటరత్నం మృతదేహానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి నివాళులర్పించారు. మంగళవారం మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి బిసి కాలనీకి చెందిన నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఓబులాపురం వెంకటరత్నం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి వెంకటరత్నం మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటరత్నం అంతిమ సంస్కారాలకు మన్నేటి వెంకటరెడ్డి రూ.15 వేలు ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మన్నేటి మాట్లాడుతూ మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

తుస్సుమన్న టీడీపీ యువత మీట్..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని యువతను అప్రమత్తం చేసేందుకు టీడీపీ ఏర్పాటు చేసిన సమావేశం తుస్సుమంది. ఈ సమావేశానికి పట్టుమని పాతిక మంది కూడా హాజరుకాక పోవడం ఒక విశేషం. టీడీపీ యువత మండల ప్రధాన కార్యదర్శి డుమ్మా కొట్టడం మరో విశేషం. వివరాల్లోకి వెళితే... వచ్చే నెల 13వ తేదీన జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో మండల తెలుగు యువత ఆధ్వర్యాన ఈ నెల 15వ తేదీ గ్రామంలో సమావేశం జరిగింది. మండల యువత అధ్యక్షులు మన్నెం కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి టీడీపీ మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, స్థానిక నాయకులు మన్నెం జీతేంద్ర తదితరులు హాజర య్యారు. యువతను ప్రోత్సాహించే దుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి మండలం నుంచి పట్టుమని పాతిక మంది యువకులు హాజరుకాక పోవడం గమనార్హం. అంతేకాకుండా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశానికి టీడీపీ యువత మండల ప్రధాన కార్యదర్శి గంగపట్నం సుధీర్ డుమ్మా కొట్టడం చర్చనీయంచ శమైంది. సుధీర్ ఉద్దేశ్యపూర్వకంగా ఈ సమావేశానికి గైర్హాజర్ అయ్యారా ? లేదా తెలుగు యువత అధ్యక్షులు కిరణ్ కావాలనే సుధీర్కు సమావేశం సమాచారం ఇవ్వలేదా ? అనే అంశాలు సందిగ్దంగా మారాయి. ఏదేమైనా ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపు కోసం చురుకైన పాత్ర పోషించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి తెలుగు యువత హాజరు కాకపోవడం, ప్రధాన భూమిక పోషించాల్సిన ప్రధాన కార్యదర్శి సుధీర్ డుమ్మా కొట్టడం వెరసి సమావేశం వెలవెలబోయింది.

సంక్షేమ ప్రభుత్వం రావాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రజా సంక్షేమ వైసిపి ప్రభుత్వం మళ్లీ రావాలని నల్లపరెడ్డి పూజితరెడ్డి కోరారు. మంగళవారం మండలం లోని సోమరాజుపల్లి గ్రామంలో వైసిపి నాయకులు బందీల వెంకట రమణయ్య ఆధ్వర్యంలో ఈ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్రెడ్డి సతీమణి, నల్లపరెడ్డి గీతరెడ్డి, కోడలు నల్లపరెడ్డి పూజితరెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి కరపత్రాలను అందజేసి జగన్మోహన్రెడ్డి సుపరిపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా అర్హతే ప్రమాణికంగా పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఆయన పాలన దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్రెడ్డి సంక్షేమ పాలన మళ్లీ పునరావృతం కావాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్, ముంగర వెంకటేశ్వర్లు, ఎస్కె జలీల్, ముంగర శ్రీకాంత్, పాల్గొన్నారు.

నవమికి ఆలయాలు ముస్తాబు..

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని సోమశిల, వరికుంట పాడు, అనంతసాగరం గ్రామాల లోని బుధవారం జరిగే శ్రీరామ నవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబ య్యాయి. వరికుంటపాడు గ్రామంలో ఉదయం పాతపాటి సుందర రామిరెడ్డి, పాతపాటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయాల్లో భారీగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. రామ భక్తులు విచ్చేసి కళ్యాణ మహోత్సవం కనులారా చూడవలసిందిగా ఆలయ అర్చకులు కోరుతున్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం చెన్నాయిపాలెం పంచాయతీకి చెందిన వెంకట్రావు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఎఎంసి ఛైర్మన్ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన వెంకట్రావు టిడిపికి గుడ్బై చెప్పి కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్కుమార్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తామంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసిపిలో చేరేందుకు వచ్చామన్నారు. తమవంతుగా పనిచేస్తానని తెలిపారు.

సర్వే పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిఐఎస్ సర్వే పనులు కొన్ని సెక్షన్లలో ఇంకా పూర్తికాలేదని ,ఇప్పటికే పలు ధపాలు చెప్పానని, ఇంకా కొద్దిమంది పూర్తి చేయలేదని వారు వెంటనే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని,లేదంటే సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు అందజేస్తామని విద్యుత్ శాఖ ఎస్ఈ వి.విజయన్ హెచ్చరించారు. మంగళ వారం ఆయన జిల్లాలోని ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్‌తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వి . విజయన్ ,ఎస్ఇ

ఆయన మాట్లా డుతూ ఎ.ఎస్.పేట, అనంతసాగరం, ఆత్మకూరు రూరల్స్, వింజమూరు, కావలి, దుత్తలూరు, ఇందుకూరుపేట కొత్తూరు, సీతారాంపురం సెక్షన్స్ వెంటనే పూర్తి చేయాలన్నారు. బిట్రగుంట ఫీడర్, భోగోలు ఫీడర్ లకు సంబంధించిన సిబ్బంది రేపటి లోగా సర్వే పూర్తిచేయాలని, లేనిచే ఆ సిబ్బందిని రిలీవ్ చేయమని కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు. వేసవిలో విద్యుత్ వాడకం పెరుగుతుందని, ఎండల నుంచి ఉపశమనం కోసం ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు వంటి ఎలక్ట్రికల్ గహొపకరణాల వాడకం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించి విలువైన ఆస్తి, ప్రాణ నష్టం జరిగే ప్రమాదముందన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకోని జిల్లా అగ్నిమాపక అధికారి వాకా శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం అగ్నిమాపక అధికారి ఎస్ వేణుగోపాల్‌రావు పర్యవేక్షణలో సిబ్బంది బాలాజీనగర్ ప్రాంతంలోని చైతన్య ప్యారడైజ్ అపార్టుమెంట్ వాసులకు అగ్నిప్రమాదాలు సంభవించినప్పడు ఏ విధంగా తప్పించుకోవాలో అవగాహన కల్పించారు.గ్యాస్ సిలిండర్ లీక్ అయినప్పడు ఏ విధంగా సిలిండర్ ప్రేలకుండా ఏ విధంగా మం టలు అదుపులోకి తీసుకురావాలో తెలిపారు.అగ్నిప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో సలహాలు, సూచనలుతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో అపార్టుమెంట్ వద్ద ఉన్న లిఫ్టులో చిక్కుకున్న వారిని ఏ తరహాలో రక్షించాలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఎస్ఐ వేధింపులు తట్టుకోలేక

చెక్‌పోస్టు ఉద్యోగి ఆత్మహత్య

పోలీస్టేషన్‌ను ముట్టడించిన గ్రామస్తులు - స్తంభించిన ట్రాఫిక్

పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరు ఎస్ఐ వేధింపులు తట్టుకోలేక మండలంలోని తెట్టు దగ్గర ఉన్న చెక్‌పోస్టులో పనిచేస్తున్న ఉద్యోగి పోకూరి సురేష్ (33) మండలంలోని గుండ్లపాలెంలో తన ఇంట్లో ఉరి వేసుకుని మంగళవారం మృతిచెందాడు. మృతిచెందే ముందు ఎస్ఐ పెట్టిన వేధింపులు గురించి ఉత్తరం రాసి తన మరణానికి కారణం గుడ్లూరు ఎస్ఐ లక్ష్మణ్ రావు అని లేఖలో పేర్కొన్నాడు. విషయం తెలుసు కున్న గుడ్లూరు సిఐ సుబ్బారావు సంఘటన స్థలానికి చేరుకోగానే మృతుని బంధువులు సిఐ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులంతా ఉరివేసుకొని మృతిచెందిన యువకుడి మృతదేహాన్ని ట్రాక్టర్లో తీసుకుని గుడ్లూరు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. స్టేషన్ ఆవరణంలో యువకుని మృతదేహాన్ని ఉంచి ధర్నాకు దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మృతుని బంధువులు స్టేషన్లకు వస్తున్నట్టు ముందుగానే తెలుసుకున్న ఎస్ఐ అక్కడినుంచి వెళ్లిపోయాడు. యువకుడు మృతి చెందటానికి కారణమైన ఎస్క్మి పైన తగిన చర్యలు తీసుకోవాలని వందలాది మంది గ్రామస్తులు నినాదాలు చేశారు. ఎస్ఐ ఎక్కడున్నారు.. రావాలని గుడ్లూరు- కందుకూరు రహదారికి వాహనాలు అడ్డుపెట్టి ట్రాఫిక్‌ను స్తంభింపజేశారు.

అసలు ఏమి జరిగిందంటే..

మార్కెటింగ్ యార్డు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ కేంద్రంలో పోకూరు సురేష్ విధులు నిర్వహిస్తున్నారు. అక్కడికి చేరుకున్న గుడ్లూరు ఎస్ఐ బియ్యం లోడు లారీల నెంబర్లు వివరాలు కావాలని ఏప్రిల్ ఒకటో తేదీన సురేష్ ను అడిగాడు. తనకు తెలియదని చెప్పడంతో ఎస్ఐ తరచుగా వేధిస్తున్నాడని బండ బూతులు తిడుతూ మానసికంగా హింస పెడుతున్నాడని మృతుడు తన ఉత్తరంలో తెలిపాడు. తనకు తెలియదని ఎంత చెప్పినా వినకుండా తన ఫోన్ ని లాక్కొని ఎస్ఐ వెళ్ళిపోయాడు. తన ఫోన్ తనకు ఇవ్వాలని బాధితుడు పోలీస్ స్టేషన్ చేరుకొని ఎస్ఐని అడిగాడు. దీంతో ఆగ్రహించిన ఎస్ఐ చేయి చేసుకోవడంతో మనస్థాపం చెందిన సురేష్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. భర్త మృతిచెందడంతో భార్య వసంత తన ఇద్దరు చిన్నారులను తీసుకొని స్టేషన్ ఆవరణలో బైటాయించి విలపించారు.

చెక్‌పోస్టు ఉద్యోగి సురేష్ మృతదేహం ఇన్‌సెట్లో సురేష్ (ఫైల్)

సురేష్(ఫైల్)

స్తంభించిన ట్రాఫిక్

గుడ్లూరు ఎస్ఐ వేధింపులు తట్టుకోలేక చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సురేష్ బలవన్మరణానికి పాల్పడడంతో మృతుడి బంధువులు గ్రామస్తులు భారీ ఎత్తున తరలివచ్చి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. గుడ్లూరు పోలీస్టేషన్ ఆవరణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మరోవైపు గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ట్రాక్టర్లు ఇతర వాహనాలు అడ్డంగా పెట్టి వందల మంది బయటయించడంతో మంగళవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. బాధితుల్ని శాంతింప చేయడానికి కందుకూరు డిఎస్‌పి శ్రీనివాసులు, కావలి డి.ఎస్.పి శ్రీనివాసులు రంగంలోకి దిగి మృతుని బంధువులతోటి గ్రామస్తుల తోటి చర్చలకి ఆహ్వానించారు. మృతికి కారణమైన ఎస్ఐపై తగిన చర్య తీసుకోవాలని మృతుని భార్య వసంతకి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని తదితర డిమాండ్లతో బాధితులు తరపున గ్రామస్తులు ధర్నాకు దిగారు. చర్చలు కొలిక్కి రాలేదు. ఎస్‌పి ఆదేశాల మేరకు మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం రూ. 10 లక్షలు నష్టపరిహారం చెల్లించేందుకు ఇరువరి మధ్య చర్చిలు జరిగినట్లు సమాచారం.

రూ. 50 లక్షల పరిహారం.. ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి..

కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఔట్సోర్సింగ్ ఉద్యోగి పోకూరి సురేష్ రెడ్డి బలవన్మరణానికి కారణమైన గుడ్లూరు ఎస్సై లక్ష్మణ్ రావుని అరెస్టు చేయాలని, సర్వీసు నుంచి తొలగించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. సురేష్ మృతిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికా దన్నారు. సురేష్ కుటుంబానికి సంఘీభావం తెలిపిన వారిలో, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాలేటి కోటేశ్వర రావు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంద్రాజుపల్లి ఆంజనేయులు ఉన్నారు.

'బుర్రా'కు ఘన స్వాగతం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మండలంలోని కొండసముద్రం గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు మనం రమేష్ ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ వెంగమ్మ , ఉప సర్పంచ్ కొల్లి వెంకట నరసింహం గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు బుర్రా మధుసూదన్ యాదవ్‌కు ఘనస్వాగతం పలికారు. అందరూ కలసి ఏకగ్రీవంగా సంఘీబావం తెలిపారు. వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్‌ను గెలిపిం చుకుంటామని సర్పంచ్ మన్నం వెంగమ్మ వైసిపి నాయకులు ముక్కాంతము తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీర స్వామి, కేసిఎస్ కన్వీనర్ ఆనుమోల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ లు చింతలపూడి రబీంద్ర, సౌడబోయిన యానాది సర్పంచు ఇరుపని సతీష్, డేగా వెంకటేశ్వర్లు, చెన్నెబోయిన ఓబులు కొండయ్య, వెంకటేశ్వర్లు, వైసీపీనాయకులు నలమోతు చంద్రమోళీ, కొల్లూరి లక్ష్మీ నరసింహం,కట్టా హనుమంతరావు,కుండ క్రాంతి, గురిజాల క్రిష్టయ్య పూలిగుంట రమేష్, యాళ్ళ హరిబ్రహ్మ రెడ్డి. యాళ్ళ కిషోర్ రెడ్డి, అనుమోలు సుబ్బారావు, ఇరువని అంజయ్య చెన్నెబోయిన శ్రీనివాసులు, ఉన్నం వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ప్రగడ వెంకటేశ్వర్లు ఉన్నారు.

బుర్రాకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం

మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయ తీలోని బలిజపాలెం గ్రామంలో మంగళవారం టిడిపి నాయకులు ఆ పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తరపున ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ఆడపా రంగయ్య టిడిపి నాయకులు అర్ధాకుల చిన్న సత్యం, జంపాల శివ, బచ్చు మాల్యాద్రి, మైల కేశవరావు, జనసేన నాయకులు,కొట్టే నారాయణ ఉన్నారు.

బలిజపాలెంలో ప్రచారం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం సరికాదు..

సిఎం జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని తెలుగుదేశం పార్టీకి,ప్రతిపక్షాలకు ఆపాదించడం సరికాదని టిడిపి నాయకులు ఖండించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యవస్థలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా జరిగిన సంఘటనను ఖండించాలన్నారు. .ఎన్నికల సమయంలోనే ఇలాంటి సంఘటనలు జగన్మోహన్ రెడ్డికే ఎందుకు జరుగుతున్నాయో తెలియడం లేదన్నారు. సంఘటన జరిగిన వారిని పట్టుకోకుండా ప్రతిపక్షాలపై దాడి చేయడం, వారిపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు. ఇది సరైన పద్ధతి కాదని హితవు పలికారు.